Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 253 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :253 | బుధవారం 10 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## డీఎంకేకు నిద్రలేకుండా చేస్తున్న విజయ్!

- తమిళ రాజకీయాల్లో సరికొత్త సంచలనం దిశగా సినీ హీరో విజయ్ అడుగులేస్తున్నారు
- మీట్ ది పీపుల్ పేరిట ఈ శనివారం నుంచి రాష్ట్ర పర్యటనలు
- తన పర్యటనల రిత్యా అవసరమైన భద్రత కల్పించాలంటూ విజ్ఞప్తి
- తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంకు బలమైన పునాది వేయడం మాత్రమే కాదు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అధికార కైవసమే లక్ష్యంగా విజయ్ అడుగులేయబోతున్నారు

# ఏపీలో వృద్ధిరేటు రెండంకెల పురోగతి

- గతేదాది కన్నా మెరుగైన ఫలితాలు
- 10.50 శాతంగా వృద్ధి నమోదు
- 2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వద్ధిపై సంతప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వద్ధి సాధనకు కషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు. సుదీర్ఘ - మిగతా3లో




## పాక్ వంకర బుద్ధి.. ప్రధాని, ఆర్మీ చీఫ్ మధ్య వైరం అంటూ ఫేక్ ప్రచారం

- సామాజిక మాధ్యమాల వేదికగా భారత్‌పై విషం
- భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని అనుకూల ఎక్స్ హ్యాండిళ్ల నుంచి ఒకేతరహా ప్రచారం



## ఆశ లేకపోతే.. జీవితమే లేదు

- సీఎం పోస్టుపై డీకే ఆసక్తికర వ్యాఖ్యలు
- సీఎం మార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దే
- హైకమాండ్ నిర్ణయం, ఆదేశాల ప్రకారం ముందుకెళ్తాం

# ఏడాదిలో నిడదవోలు అభివృద్ధికి రూ.300 కోట్లు



- నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించా
- నిడదవోలు పట్టణంలోనే రూ.105.80 కోట్లతో అభివృద్ధి పనులు
- స్థానికంగా ఉన్న 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతా
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, నిడదవోలు**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. మంగళవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. నిడదవోలు శాసనసభ్యుడిగా ఏడాది కాలంలో దాదాపు రూ.300 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మరో రూ.180 కోట్లతో పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. నిడదవోలు పట్టణంలోనే రూ.105.80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. - మిగతా3లో



## రాయలసీమలో వైకాపా పట్టు కోల్పోయింది

- మంత్రి పయ్యావుల కేశవ్
- అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్
- "తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది
- గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు.



## నేపాల్‌లో సైనిక పాలన?

- యువత హింసాత్మక ఆందోళనలకు దిగొచ్చిన కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా
- సైన్యం సూచన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
- ఈ క్రమంలో తనను సురక్షితంగా దేశం దాటించాలనే షరతు మీద ఆయన సైన్యం చెప్పింది చేసినట్లు అక్కడి మీడియా కథనాలు

## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



- కూటమి అభ్యర్థిపై గెలుపు
- భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నిక
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం
- ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ**

భారత 17వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణ ఎన్నికయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి.. కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు వచ్చాయి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఎన్నికల్లో మొత్తం 767 మంది ఎంపీలు ఓటు వేశారు. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఎన్డీయే అభ్యర్థి అయిన సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి - మిగతా3లో



## హిమాచల్‌లో వరదలు.. రూ.1500 కోట్ల తక్షణ సాయం

- రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే
- మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం
- ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటాం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ

## టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్ జగన్ భరోసా



- "గత పాతికేళ్లుగా టూరిజం సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిలో 504 మంది, ఔట్‌సోర్సింగ్‌లో 488 మంది ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నారు
- కానీ ఈ జీవోతో మాకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారు
- టూరిజం ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం ద్వారా మా కుటుంబాలు రోడ్డున పడతాయి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఆంధ్రప్రదేశ్-ఏఐటీయూసీ) ప్రతినిధుల బృందం మంగళవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిసింది. కూటమి పాలనలో తాము పడుతున్న ఇబ్బందులు, బాధలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థలోని 22 హొటల్స్, రిసార్ట్‌లను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు వీలుగా ఇచ్చిన జీవో నెంబర్ 23 తీసుకొచ్చింది. దానిని అడ్డుకోవాలని కోరుతూ ప్రతినిధుల బృందం - మిగతా3లో

## మా దేవుడు మాన్యం భూమిని మాకు ఇప్పించండి
### పాలూరి వెంకటముని



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
శ్రీకాళహస్తి పట్టణంలోని 19వ వార్డు ఎంఎం వాడ గ్రామానికి సంబంధించి శ్రీరామ మందిరం నీకు గల దేవుడు మాన్యం పొలం ఐదు ఎకరాలను కొందరు భూ ఆక్రమణదారులు రియల్ ఎస్టేట్ పేరుతో పక్కనున్న ఈ దేవుడు మాన్యాన్ని ఆక్రమించి ఫ్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. కావున శ్రీకాళహస్తి తహసిల్దార్ ఎంఆర్పిఎస్ తరపునుండి పాలూరి వెంకటముని భూ కబ్జాదారుల నుండి ఈ భూమిని కాపాడి సర్వే చేసి మా మాదిగలకు సంబంధించిన ఈ దేవుడు మాన్య భూమిని తిరిగి ఇప్పించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా కట్ట పుట్టాలమ్మ జాతర



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
ఎస్ఆర్ పురం మండలం వివిపురం గ్రామ దేవత కట్టపుట్టాలమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. మంగళవారం కట్ట పుట్టలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కట్ట పుట్టాలమ్మ జాతర సందర్భంగా లక్ష్మీ కుమారి సిద్దయ్య శెట్టి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 09:**
శ్రీకాళహస్తిలో రైతన్నకు తోడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అన్నదాత పోరు నిరసన కార్యక్రమానికి ర్యాలీగా బయలు దేరుతున్న సమయంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, తల్లి ఇంట్లో అకస్మారక స్థితిలోకి వెళ్లడంతో విషయం తెలుసుకొని హుటాహుటిన నిరసన కార్యక్రమము నుండి హాస్పిటల్‌కి బయలుదేరి వెళ్లారు. రైతన్న నిరసన కార్యక్రమం అనంతరం హాస్పిటల్ వద్ద బియ్యపు మధుసూదన్‌రెడ్డి పరామర్శించి వారి తల్లి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, సత్యవేడు సమన్వయకర్త రాజేష్ తదితర వైఎస్ ఆర్సిపి శ్రేణులు. మాజీ ఎమ్మెల్యే ను శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాస్పిటల్ వద్దకు వచ్చి పరామర్శించారు.

## శ్రీకాళహస్తిలో వైసీపీ
## అన్నదాత పోరు నిరసన కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
శ్రీకాళహస్తిపట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రైతన్నలతో కలిసి ఆర్డీవో కార్యాలయం ముందు అన్నదాత పోరు నిరసన తెలియజేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమున కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం,శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి, సత్యవేడు సమన్వయకర్త రాజేష్ తదితర వైఎస్ఆర్సిపి శ్రేణులు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రైతన్నలతో కలిసి వారికి న్యాయం జరగాలని మద్దతుగా ర్యాలీ చేస్తూ ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి మెమోరాండం, అందజేసి యూరియా సహా రైతుల కు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని అలాగే బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు. అలాగే పంటలకు గిట్టు బాటు ధర కల్పించి ఉచిత పంటల బీమాను పునరుద్దించి అందరికీ వర్తింపజేయాలని కోరారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పార్లమెంట్ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వయ్యాల కృష్ణారెడ్డి, బర్రి సుదర్శన్ రెడ్డి, సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, పగడాల రాజు, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను మోసగించిన గత వైసీపీ ప్రభుత్వం
### పంటల భీమా పేరుతో రైతులను జగన్ మోసం చేశాడని మండిపడ్డ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
శ్రీకాళహస్తి వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ధ్వజమెత్తారు. జగన్ ఉచిత పంటల భీమా పేరుతో రైతులను మోసం చేశాడని. ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా ఒక్క కేజీ కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్యరంగాలను సర్వనాశనం చేసి, నేడు కూటమి ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, భీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అందిస్తోందని అని తెలిపారు. రైతు సంతోషంగా ఉంటేనే గ్రామం, రాష్ట్రం బాగుంటాయని, రైతును మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం, వ్యవసాయంలో యూరియా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వలన



రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వలన యూరియా డిమాండ్ అనూహ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరువాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వలన ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరా పై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్ కి 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ, ఆర్.ఎస్.కే.ల ద్వారా అమ్మకానికి సిద్దంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. 50% ప్రయివేటు డీలర్లు, 50% ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా గతంలో అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, 70% ప్రభుత్వం ద్వారా మరియు 30% ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంబించామని అన్నారు. ఆర్.ఎస్.కె సేవలు మరింత మెరుగుపరిచామని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి సరాసరి ఆర్.ఎస్.కె ల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియా అమ్మకాలు జరగగా, కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో ఆర్.ఎస్. కె ల ద్వారా 292కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలియజేశారు.

## ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం
### కోర్ ప్రతినిధి ప్రియాంక.



**వీ,కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
మంగళవారం రోజు వీకోటలో జరిగిన అవగాహనసదస్సులో భాగంగా..ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోర్ కమిటీ ప్రతినిధి ప్రియాంక ప్రజలకు పిలుపునిచ్చారు. వీకోట సచివాలయ ప్రాంగణంలో ఏపీ సాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా విస్తృత అవగాహన కల్పించారు. ఎయిడ్స్ సిఫలస్ గనేరియా లాంటి సుఖవ్యాధులకు దూరంగా ఉండాలని. వాటి భారీన పడితే నరకం అనుభవించాల్సి ఉంటుందని, కావున ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్త పడాలని తెలియజేసినారు.

## తహసిల్దార్ పార్వతిచే వివాదస్పద స్థలం పరిశీలన



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో వివాదస్పదస్థలాన్ని తహసిల్దార్ పార్వతి పరిశీలించారు. మంగళవారం చౌడేపల్లి పరిధిలోని గోసల కురపల్లికి చెందిన మహేష్ కుమార్ చిత్తూరులోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు అర్జీ ఇచ్చాడు, ఈ నేపథ్యంలో వివాహ స్పద స్థలాన్ని తాసిల్దారు పార్వతి పరిశీలించారు. రికార్డులను పర్యవేక్షించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి నీటిని దారి మళ్లించండి మహాప్రభు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
మరుగుదొడ్డి నీటితోపాటు వ్యర్థ పదార్థాలను ఇంటి ముందుకు వదులుతున్నారని న్యాయం చేయాలని ఓ మహిళ వేడుకొంటోంది. పట్టణంలోని మేదరదొడ్డికి చెందిన సుశీలమ్మ కూలి పనులు చేసుకుంటూ నివసిస్తోంది. ఇంటి ముందు ఉన్న వ్యక్తులు వారి ఇంటి నుంచి వచ్చే మరుగుదొడ్డి నీటిని వ్యక్తపదార్థాలను తన ఇంటి ముందుకు విడచి పెడుతున్నారని సుశీలమ్మ వాపోయింది. ఇంట్లోకి వెళ్లాలంటే దుర్వాసన వస్తుందని పలుమార్లు తెలిపిన తమపైకి దౌర్జన్యానికి వస్తున్నారని ఆమె తెలిపింది. ఎదురింటి వారు విడచిపెట్టే మరుగుదొడ్డికి సంబంధించిన



వ్యర్థ పదార్థాల వల్ల అంటురోగల బారిన పడుతున్నామని అధికారులు స్పందించి న్యాయం చేయాలని సుశీలమ్మ కోరుతోంది, సాధారణంగా మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవాలంటే సంబంధిత చర్యలు తీసుకొని గొయ్యితీసి ఇతరులకు అసౌకర్యం కల్పించకుండా చూడాల్సి ఉంది, అయితే ఇందుకు విరుద్ధంగా ఉందని సుశీలమ్మ తెలిపింది. పంచాయతీ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుకుంటుంది.

## ఆశా కార్యకర్త స్థిర నివాసులకి కేటాయించాలి

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**



చౌడేపల్లి మండలం పెద్ద యల్లాకుంట్ల గ్రామ పంచాయతీకి చెందిన ఆశాకార్యకర్త నియామకాలు నిబంధనలను పాటించాలని గ్రామస్తులు వైద్యాధికారిని మనకు వినతి పత్రాన్ని అందించారు. పెద్దయల్లాకుంట్ల గ్రామ పంచాయతీకి చెందిన గ్రామాలలో ఉన్న కోడలు కు అవకాశం కల్పించాలి, మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీకి చెందిన ఆశా కార్యకర్త లక్ష్మీదేవి మరణించడంతో ఆమె స్థానంలో కొత్తగా నియామకానికి ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ఈ క్రమంలో ప్రస్తుతం నియమించిన ఆశా కార్యకర్తకు ఎలాంటి నిబంధనలు పాటించకుండా నియమించారని మరల క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నియామకాలు జరపాలని గ్రామస్తులు రమేష్, సురేష్, ఓబుల్ రెడ్డి, సురేంద్ర, శ్రావణి, వెంకటరమణ, తదితరులు వైద్యాధికారి మోనాకు వినతి పత్రాన్ని అందించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా వైద్యాధికారిని తెలిపారు.

## న్యాయం జరగాలి మాకు రక్షణ కావాలి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ ఆర్చి కూడలి వద్ద ఉన్న ఆర్చి పరిసర ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాన్ని బార్ వద్దు అంటూ స్థానికంగా ఉన్న మహిళలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. మద్యం దుకాణం వద్దు మహిళాలకు రక్షణ కావాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ ఈ ప్రాంతం నందు మద్యం దుకాణం బార్ ఏర్పాటు చేస్తే మహిళలకు రక్షణ కరువతోందని ప్రస్తుతం సమాజంలో మద్యం తాగే వ్యక్తుల వల్ల ఎటువంటి అనర్థాలు జరుగుతున్నాయో చూస్తున్నామని అలాంటి అనర్థాలు ఈ ప్రాంతం నందు జరగకుండా ఉండాలంటే, ఈ ప్రాంతం నందు మద్యం దుకాణాన్ని రద్దు చేయాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మధ్యన దుకాణం రద్దు చేసే వరకు ప్రతిరోజున వినూత్న రీతిలో నిరసనలు తెలియజేస్తామని మహిళలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇళ్ల మధ్యలో మద్యం దుకాణం పెట్టడానికి ప్రభుత్వం ఏ విధంగా అనుమతిస్తుందో చెప్పాలంటే ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇకనైనా మహిళలకు రక్షణ లేనువంటి ఇటువంటి మద్యం దుకాణాలను ఇళ్ల మధ్యలో పెట్టవద్దంటూ ప్రభుత్వాన్ని కోరారు.

## శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులు పెంచండి
### డిపో మేనేజర్‌కి వినతి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**
శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు శ్రీకాళహస్తి బస్సు డిపో వివిధ ప్రాంతాలకి బస్సు సర్వీసులు పెంచాలని టీడీపీ నాయకులు టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ డీవీ నారాయణ, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, వాకచర్ల గురప్ప శెట్టి లు కోరారు. మంగళవారం శ్రీకాళహస్తి డిపో మేనేజర్ చంద్రయ్య కలిసి లేఖను ఆయనకి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నైకి ప్రస్తుతం ఉన్న బస్సు సర్వీసులు సరిపోవటం లేదని స్థానికుల నుంచి వచ్చిన వినతుల మేరకు శ్రీకాళహస్తి డిపో నుంచి బస్సు సర్వీసులని పెంచాలని కోరారు. పొరుగున ఉన్న తమిళనాడు రాష్టానికి మధాహ్నం మూడు తరువాత శ్రీకాళహస్తి నుంచి బస్సు సర్వీసులే లేవని దీనివల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. అదే తమిళనాడు డిపో నుంచి అర్ధరాత్రి వరకు బస్సులు తిరుగుతున్నా యని దీని వల్ల మన సంస్థకి ఆదాయం తగ్గిపోతోందని సర్వీసులు పెంచాల్సిందిగా కోరారు. అలాగే గతంలో శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రం నుంచి విజయవాడ, నెల్లూరు డిపోకి బస్సులు నడిచేవని వాటిని తొలగించారని వాటిని తిరిగి పునః ప్రారంభించాలని కోరారు. అలాగే ఉదయం ఆరు గంటల నుంచి నాయుడుపేటకి బస్సులు లేవని ఆ సమయంలో బస్సులు నడపాల్సిందిగా కోరారు. ఈ మేరకు డిపో మేనేజర్‌ని కోరారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని
### ముందస్తు ప్రణాళికలు సిద్ధంచేస్తున్న బిజెపి నాయకులు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**



వెదురుకుప్పం మండలంలో భారతీయ జనతాపార్టీ మండలఅధ్యక్షుడు బి.అశోక్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 తేదీన చేయవలసిన అన్నదాన కార్యక్రమం, చెట్లు నాటడం, పరిశుభ్రత, రక్తదానం మరిన్ని సేవాకార్యక్ర మాల గురించి చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా మండల అధ్యక్షుల ఆదే శానుసారం యువమోర్చ అధ్యక్షులు టీ.రామకృష్ణ రెడ్డి ఇద్దరు ఉపాధ్యక్షులు బి. దామోదర్ రెడ్డి, వినాయక రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.తిరుమల రెడ్డిని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యక్షులు సోమురాజు, శంకర్ రెడ్డి, కనకమ్మ, కోశాధికారి సవిరెడ్డి, మురళి, కార్యద ర్శులు రాజేంద్ర రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి గుణశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రకాష్, ఎస్టి మోర్చా అధ్యక్షులు శేఖర్, ప్రభాకర్ రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# అప్పటిదాకా మీకు నడ్డా నెంబర్ గుర్తుకు రాలేదా?



**కృష్ణా జిల్లా:** రైతు కన్నీరు కారిస్తే రాష్ట్రానికి అరిష్టం అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. రైతుల కష్టాలు పగవాడికి కూడా రాకూడదనట్లుగా ఉన్నాయన్న పేర్ని నాని.. రైతుకు విత్తనం, ఎరువులు, గిట్టుబాటు ధరలు దక్కడం లేదన్నారు. 'కూటమి ప్రభుత్వంలో రైతు కంట కన్నీరు ఆగటం లేదు. మోదీ త్వరగా జమిలీ ఎన్నికలు పెడితే కానీ ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోయేలా లేదు. చంద్రబాబు నాది నలభై ఏళ్ల అనుభవం.. నాకన్నా పోటుగాడు లేడంటాడు. జగన్ నిరసనలకు పిలుపునిచ్చే వరకు చంద్రబాబు స్పందించలేదు. వ్యవసాయ శాఖ మంత్రి అన్నీ బాగానే ఉన్నాయంటారు. రైతులు యూరియా దాచుకున్నారని మొన్న అన్నాడు. రైతులు మూడుసార్లకు కలిపి ఒకేసారి 75 కేజీలు యూరియా తీసుకుని దాచుకున్నారు అని నిన్న అంటాడు. వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి బాధ్యత ఏమైంది?" అంటూ పేర్ని నాని ప్రశ్నించారు. "కనీసం రైతులకు ఎంత యూరియా అవసరమో తెలుసుకోండి. మా లెక్క ప్రకారం 100 నుంచి 125 కేజీల యూరియా అవసరం ఉంటుంది. మీ లెక్క ప్రకారమైనా 75 కేజీలు ముందే తెచ్చుకోవటం తెలియదా?. యూరియా విషయంలో డ్రామాలు ఆడుతున్నారు. నడ్డాతో మాట్లాడేశారు.. యూరియా పార్సిల్ చేస్తున్నారు.. వచ్చేస్తుంది అన్నారు మోతమోగిస్తున్నారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్ నిరసన అనేంత వరకు నడ్డా నెంబర్ మీకు గుర్తుకు రాలేదా?. ఎరువులు తెప్పించుకోవాల్సింది మే, జూన్‌లో కదా.. ..రైతులు రోడ్డెక్కి అల్లాడుతుంటే మీకు కళ్ళు పోయాయా?. రైతులు ఎండలో నిలబడలేక క్యూలైన్లలో చెప్పులు పెట్టి పడిగాపులు కాస్తుంటే వైఎస్సార్‌సీపీ వాళ్ళు గ్రాఫిక్స్ చేస్తున్నారంటున్నారు. ఎవరిని మోసం చేయాలని మీరు ఇదంతా చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వాళ్లను రోడ్డెక్కనివ్వరు.. ధర్నాలు చేయనివ్వరు. కానీ రైతులకు యూరియా అందుతుందా?. వైఎస్సార్‌సీపీ వాళ్లను పోలీసులను పెట్టి కట్టడి చేసే బదులు.. ఏ ఇంట్లో యూరియా దాచుకున్నారో బయటకు తెచ్చేందుకు వాడొచ్చు కదా రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుంది. రైతు కష్టాలు చూపించటానికి ప్రజల దగ్గర ఉన్న ఫోన్లు చాలు. వైఎస్సార్‌సీపీ వాళ్లను, సోషల్ మీడియా వాళ్లను బొక్కలో వేయాలి అంటున్నారు. ..రేపు మీరు ఓట్ల కోసం వెళ్తే రైతులు, మిమ్మల్ని ఎందులో వేస్తారు?. ఈ రాష్ట్రంలో.. ఈ ప్రభుత్వం వల్ల ఎవరు సుఖంగా ఉన్నారు? కనీసం మీ పార్టీ నేతలైన సుఖంగా ఉన్నారా?. ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని కార్యకర్తలు అంటున్నారు. మంత్రులు దోచుకుంటున్నారు అని ఎమ్మెల్యేలు అంటున్నారు. మంత్రులను అడిగితే మాదేముంది బాబు, కొడుకులు దోచుకుంటున్నారు అంటున్నారు. ఎమ్మెల్యేలకు క్లాస్ పీకాడు అని మీ అనుకూల మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. మీకు మూటలు మూటలు డబ్బులు చందాలు ఇచ్చిన వాళ్లు కూడా ఏడుస్తున్నారు ఈ ప్రభుత్వం మాది అని భావిస్తున్న రెండు కులాలు ఏడుస్తున్నారు. కమ్మలు, కాపులు కనీసం అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకటం లేదంటున్నారు. దేశ విదేశాలు తిరిగి చందాలు పోగేశారు. ఇప్పుడు వాళ్ల పొలాలేమో ఎమ్మెల్యేలు ఆక్రమించుకుంటున్నారు. ఇవాళ ఇంటి పన్ను మారాలన్నా కూడా టీడీపీ వార్డ్ ఇంచార్జీకి 25 వేలు కప్పం కట్టాలి. బెజవాడలో పరిస్థితి ఎలా ఉందో మీకు చందాలు ఇచ్చినవాళ్లను అడిగితే చెప్తారు" అని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ది



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# లోకేష్ కు పదోన్నతి... ఏకాభిప్రాయం సాధించిన టీడీపీ

**కడప:** లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు.టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహం పక్కా ఉంటుంది. పార్టీలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దాని కోసం బలంగా చర్చ జరగాలని భావిస్తారు. ఏకాభిప్రాయానికి ఎక్కువ శాతం ప్రయత్నిస్తారు. అందుకు తగ్గట్టు సానుకూలత వచ్చిన తరువాతే నిర్ణయం తీసుకుంటారు. ఆది నుంచి అదే వ్యూహం. ఇప్పుడు లోకేష్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి విషయంలో సైతం అదే ఫార్ములాను అనుసరించారు. మహానాడు వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటన ఉంటుందని అంతా భావించారు. అనుకూల మీడియాలో సైతం దీనిపైనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. వ్యతిరేక మీడియాలో సైతం ఇదే హైలెట్ అయ్యింది. కానీ అందరి అంచనాలను తెరదించుతూ..మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ వ్యక్తమైంది. అయితే ఈ విషయంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు.ఈసారి టీడీపీ మహానాడు అజెండా చూస్తే లోకేష్ ను ప్రాజెక్టు చేసేందుకు పక్కగా పనిచేసిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే టీడీపీ భావి నాయకుడిగా లోకేష్ ను చూపించే ప్రయత్నం గట్టిగానే జరిగింది. యనమల రామక్రిష్ణుడు లాంటి సీనియర్ నేతలు పక్కకు వెళ్లిపోయారు. కింజరాపు రామ్మోహన్ నాయుడులాంటి నేతలు క్రియాశీలకంగా కనిపించారు. మహానాడు వేదికగా జూనియర్లకు ఈసారి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అచ్చంగా చెప్పాలంటే లోకేష్ టీమ్ తోనే మాట్లాడించారన్న మాట. దాదాపు మాట్లాడిన వారంతా ఎన్టీఆర్, చంద్రబాబుతో పాటు లోకేష్ గురించి ప్రస్తావించారు. తద్వారా వారిద్దరి తరువాత టీడీపీ పగ్గాలు లోకేష్ కే అని తేలిపోయింది. ఈ విషయంలో చంద్రబాబు ఆలోచనకు తగ్గట్టుగానే మహానాడులో వ్యూహం ప్రకారం అంతా జరిగిపోయింది. అలా పూర్తి చేశారు కూడా.నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని తన చేతిలో పెట్టుకున్నారు చంద్రబాబు. సగటు టీడీపీ కార్యకర్త అభిప్రాయం తెలుసు. వారి విషయంలో ఎలా వ్యవహరించాలో చంద్రబాబుకు తెలుసు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన కొద్దిరోజులకే టీడీపీలో చేరారు. కానీ 1985 మధ్యంతర ఎన్నికల్లో పోటీచేయలేదు. కేవలం టీడీపీ వ్యవహారాలు చూసుకుంటానని ఎన్టీఆర్ కు చెప్పారు. అది మొదలు సగటు టీడీపీ నాయకుడి నుంచి కార్యకర్త వరకూ అందరితో సంబంధాలు ఏర్పాటుచేసుకున్నారు. అనతికాలంలోనే పార్టీ యావత్ ను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. 1995లో టీడీపీలో సంక్షోభ సమయంలో ఎన్నెన్నో ప్రశ్నలు, చిక్కుముళ్లను అధిగమించారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు, చివరికి నందమూరి కుటుంబసభ్యులు నందమూరి తారక రామారావును కాదని ..చంద్రబాబు వైపు మొగ్గుచూపారంటే పార్టీ శ్రేణుల్లో ఆయనపై అపార నమ్మకమే కారణం. అయితే దానిని వెన్నుపోటు అని..రాజకీయ దురాక్రమణ అని విశ్లేషకులు, ప్రత్యర్థులు రకరకాల పేర్లు పెట్టారు. కానీ ప్రజలు మాత్రం చంద్రబాబును ఆమోదించారు. పార్టీ శ్రేణులు మూడు దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో పనిచేసిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇప్పుడు లోకేష్ సైతం పార్టీ శ్రేణుల్లో అదే ఆత్మస్థైర్యాన్ని నింపారు. లోకేష్ క్రియాశీలకం అయిన తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల బాగోగులు చూసుకుంటున్నారన్న నమ్మకం కుదిరింది. దశాబ్ద కాలం కిందట ఇదే టీడీపీ శ్రేణులకు సైతం లోకేష్ పై ఎంతమాత్రం నమ్మకం లేకుండా పోయింది. కానీ పదేళ్లలో అన్నిరకాల ఇబ్బందులను అధిగమించారు లోకేష్. సీనియర్ల నుంచి కూడా అభ్యంతరాలు తొలగిపోయాయి. వారు సైతం లోకేష్ కు జైకొట్టక తప్పని పరిస్థితి. అటు చంద్రబాబు సమకాలీకులైన సీనియర్ల వారసులు సైతం లోకేష్ టీమ్ లోకి వస్తున్నారు. లోకేష్ వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలు తలెత్తుకొని తిరుగుతున్నారని.. వారిని అన్నివిధాలా కాపాడుకోవడంలో సక్సెస్ అయ్యారని మహానాడు వేదికగా టీడీపీ నాయకులతోనే చెప్పించారు. లోకేష్ కు ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వకపోవచ్చు కానీ..భవిష్యత్ లో పార్టీ పగ్గాలు ఆయనేవనని మాత్రం స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు.

## ఏపీలో వృద్ధిరేటు రెండంకెల పురోగతి

-మొదటిపేజీ తరువాయి

సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వద్ధికి అవకాశం ఉందన్నారు. వద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వద్ధి కనిపిస్తోందని తెలిపారు.

## ఏడాదిలో నిడదవోలు అభివృద్ధికి రూ.300 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

స్థానికంగా ఉన్న 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని, ఇప్పటికే ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో రూ.52.09 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మతులు, నిర్మాణాలు చేపట్టగా రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. నిడదవోలు రూరల్, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని దాదాపు 40 గ్రామాల్లో స్వయంగా పర్యటించామని, 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనుల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్వోబీకి రూ.95 కోట్లు మంజూరు కాగా, అందులో రూ.40 కోట్లతో 60 శాతం పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు త్వరిగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.
ప్రభుత్వంతో చర్చించి జులై 2024లో ఎర్రకాలువ ముంపునకు గురై 3071.41 హెక్టార్లలో పంట నష్టపోయిన 4631 మంది రైతులకు రూ.5.22 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేయించానని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. దశాబ్దాల కల అయిన ఎర్రకాలువ ముంపుకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. పర్యాటక మంత్రిగా వచ్చిన అవకాశంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టులో నిడదవోలును అంతర్భాగం చేసి 4 కోట్లతో పర్యాటకంగా ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమలో వైకాపా పట్టు కోల్పోయింది



**అనంతపురం:** అరాచకం, విధ్వంసానికి జగన్.. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో వైకాపా పూర్తిగా పట్టుకోల్పోయిందని చెప్పారు. అనంతపురంలో బుధవారం 'సూపర్‌సిక్స్–సూపర్‌హిట్' విజయోత్సవ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది. గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం" అని పయ్యావుల తెలిపారు.

**జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదు: సురేంద్రబాబు**

రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. "పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదు" అని సురేంద్రబాబు అన్నారు.

## టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్ జగన్ భరోసా


-మొదటిపేజీ తరువాయి



వైఎస్ జగన్‌కు ఓ వినతి పత్రం సమర్పించింది. "గత పాతికేళ్ళుగా టూరిజం సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిలో 504 మంది, ఔట్‌సోర్సింగ్‌లో 488 మంది ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. కానీ ఈ జీవోతో మాకు ఉద్యోగ భద్రత లేకుండా చేశారు. టూరిజం ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం ద్వారా మా కుటుంబాలు రోడ్డున పడతాయి" అని జగన్ వద్ద కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తన దృష్టికి వచ్చిన విషయాలను పరిశీలించిన వైఎస్ జగన్.. టూరిజం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని, ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.

## భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

-మొదటిపేజీ తరువాయి



అయిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 17 మంది ఎంపీలు గైర్హాజరవగా.. 15 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఎలక్టోరల్ కాలేజీలో మొత్తం 781 మంది సభ్యులు ఉన్నారని రాజ్యసభ సెక్రటరీ తెలిపారు. ఎన్నికల్లో 767 మంది సభ్యులు ఓటు వేశారని.. 752 చెల్లుబాటు అయ్యాయని ఆయన తెలిపారు. విజయానికి 377 ఓట్లు అవసరమని వివరించారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. ఆయన 1957 అక్టోబర్ 20న తమిళనాడు తిరుప్పూర్‌లో సీకే పొన్నుసామి, కే జానకి దంపతులకు జన్మించారు. తూత్తుకుడిలోని వీఓ చిదంబరం కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ అందుకున్నారు. 1974లో ఆయన జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికయ్యారు. 1980లో బీజేపీలో చేరారు. అటల్ బిహారీ వాజ్‌పేయికి సన్నిహితుడు. ప్రస్తుతం ఆయన తమిళనాడు గవర్నర్‌గా కొనసాగుతున్నారు. అంతకుముందు ఆయన జూలై 31, 2024 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేశారు. అంతకుముందు ఫిబ్రవరి 2023 నుంచి జూలై 2024 వరకు జార?ండ్ గవర్నర్‌గా సేవలందించారు. తెలంగాణ గవర్నర్‌గా పని చేసిన తమిళిసై సౌందర్ రాజన్ రాజీనామా చేయడంతో ఆమె స్థానంలో తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఆయన ఆర్ఎస్ఎస్‌లో పని చేశారు. బీజేపీ నుంచి 1998 లో కోయంబత్తూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లోనూ మళ్లీ గెలుపొందారు. ఆయన తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కూడా . 2004 సార్వత్రిక ఎన్నికల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన కే సుబ్బరాయన్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. ఇటీవల జగ్‌దీప్ ధన్‌ఖర్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో బీజేపీ ఆయనను ఎన్డీయే అభ్యర్థిగా ప్రకటించింది.

## దోచుకునింది దాచుకునింది వైసిపి ప్రభుత్వం లోనే

## కార్వేటినగరం యువత అధ్యక్షుడు మురళి


**కార్వేటినగరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**



దోచుకుందిదోచుకుంది వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని కార్వేటినగరం మండల టిడిపి యువత అధ్యక్షుడు మురళి అన్నారు. మంగళవారం కార్వేటినగరం మండలంలో మురళి నివాసంలో మురళి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణస్వామి గతంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం రెండో పులివెందుల అని చెప్పిన నీవు మా యంగ్ అండ్ డైన మిక్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నీ కుమార్తె కృపా లక్ష్మిని చిత్తుగా ఓడించి అత్యధిక మెజారిటీతో గెలుపొందాడు... ఓడిపోయి మీరు మా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పై ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు గత వైసిపి ప్రభుత్వంలో గ్రావెల్ మాఫియా ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా ఎర్రచందనం మాఫియా గ్రానైట్ మాఫియా చేసి దోచుకుని దాచుకుని ఇప్పుడు మా ఎమ్మెల్యే పై అవినీతి ఆరోపణలు చేస్తే ఊరుకోం... సిట్ అధికారులు మీ అవినీతి చిట్టాను విప్పుతారు జాగ్రత్త అని నారాయణస్వామిని మురళి హెచ్చరించారు.

## సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాలి

## ఆధ్యాత్మికవేత్త గౌరీ శంకర్ గురూజీ



**గుంటూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**

ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, నైతిక విలు వలను పెంచి, తద్వారా సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయులు పాటుబడాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీమహా విద్య ఉపాసకులు, బ్రహ్మ శ్రీ డాక్టర్ పి.వి.గౌరీ శంకర్ గురూజీ పిలుపిచ్చారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన గురు పూజా మహెూత్సవాలను పురస్కరించుకుని గురూజీ గోరంట్ల శివా గ్రీన్ వ్యాలీలో సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు దంపతులను శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ.. నిమ్మరాజు గడచిన 45 ఏళ్లుగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని అటు సమాజ శ్రేయస్సుకు, ఇటు యూనియన్ నేతగా సహచర జర్నలిస్టు మిత్రుల సంక్షేమానికి తనవంతుగా పాటుపడుతున్నారని ప్రశంసించారు. అదే బాటలో అందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరముందన్నారు.నిమ్మరాజు స్పందిస్తూ.. గౌరీ శంకర్ గురూజీ కుటుంబంతో తనకు నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యం వుందని సంతోషం వ్యక్తపరిచారు. రెండు దశాబ్దాల పాటు ఆయన ఆంధ్రభూమి దినపత్రికలో కల్చరల్ రిపోర్టర్‌గా చక్కగా పనిచేశారని గుర్తుచేస్తూ, విద్యార్థిదశ నుంచే ఆయనలో ఆధ్యాత్మిక చింతన మెండుగా వుండేదని తెలిపారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యంత ప్రయోజనం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**



వివిధరకాల వస్తువులపై కేంద్రప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం, ద్వారా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని డాక్టర్, ఎన్ ఎస్ తులసీనాథ్ కుప్పం నియోజక వర్గ ఇన్చార్జ్ రెస్కో డైరెక్టర్ అన్నారు. అందుకు ప్రధాని నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్కు ధన్యవాదాలు తెలిపారు. కుప్పంలో ఆయన మాట్లాడుతూ... 330కు పైగా వస్తువుల పై ముఖ్యంగా సిమెంట్, పాల వస్తువులు, సబ్బులు, నూనెలు తదితర వాటిపై జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తగ్గించిం దన్నారు. బీమా పాలసీలపైనా జీఎస్టీని ఎత్తివేయడం శుభ పరిణామమని ఆయన పేర్కొన్నారు. **బర్కత్పుర:** నరేంద్రమోదీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ తగ్గిం పు నిర్ణయం దేశ వ్యాప్తంగా పేదలు, మధ్య తరగతి, రైతు కుటుంబాలకు గొప్ప ఊరటని స్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, మద్యతర గతి ప్రజలకు అవసరమైన వాహనాలు, ఎలాక్ట్రానిక్స్ వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయన్నారు. ఈ నిర్ణయం పేదలకు నరేంద్రమోదీ బహుమతి అని ఆయన అభివర్ణించారు.

## కుప్పంలో సీఎన్జీ చెత్త వాహనాలను ప్రారంభించిన

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్..



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**

కుప్పం బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సీఎన్జీ చెత్త వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, కె.పి.ఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రిబ్బన్ కట్ చేసి వాహనాలను పచ్చ జెండా ఊపి ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్ ప్రారంభించడం జరిగింది. మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సి కంచర్ల శ్రీకాంత్, ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం.. కుప్పం మున్సి పాలిటీలో మొట్ట మొదటిసారిగా సీఎన్ జి చెత్త వాహనాలను ప్రారంభించడం జరిగింది. కుప్పం మున్సిపాలిటీని మోడ్రన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యం.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం,అధ్యక్షులు రాజ్ కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, సత్యేంద్ర శేఖర్, ప్రేమ్ కుమార్, జిమ్ దాము, జాకీర్ అహ్మద్, సోము, సుగుణమ్మ, జనసేన నరేష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పై పోరుబాట..

### కదం తొక్కిన వైఎస్ఆర్సిపి రైతు విభాగం



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**

వైఎస్ఆర్సిపి రైతు విభాగం ఆధ్వర్యంలో భారీగా రైతులు వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు యూరియా పోరుబాట కార్యక్రమంలో కదం తొక్కారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని కొత్తపల్లి మిట్ట కూడలిలో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ కృపా లక్ష్మి ఆధ్వర్యంలో రైతు పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గత 16 నెలల కాలంలో రైతులు పంటలు పండించుకోకుండా, పల్లె ప్రాంత భూములు వెలవెల పోతున్నాయని, దీనంతటికీ కారణం కూటమి ప్రభుత్వమేనని రైతుల గ్రహించాలని సూచించారు. ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం కనీస అవసరాల మేరకు యూరియా సరఫరా నిలిపివేసి, రైతు గోడును విస్మరిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో వైఎస్ఆర్సిపి నేతృత్వంలో రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని సంకేతమిచ్చారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మిట్ట కూడలి నుంచి దాదాపు వందలాది బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం చిత్తూరు కేంద్రంగా ఉన్న ఆర్డిఓ కార్యాలయంకు చేరుకొని రైతుల పక్షాన ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మనీ, పార్టీ అధ్యక్షుడు మనీ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి విజయబాబు, జీడీ నెల్లూరు ఢిల్లీ టీం,పెనుమూరు మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, యువ నాయకుడు నవీన్ కుమార్ రెడ్డి, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి,కుప్పయ్య, శేషాద్రి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పిల్లలు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**



చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి, దంపతులైనటువంటి మా అమ్మానాన్నలకు 33వ పెళ్లిరోజు శుభాకాంక్షలు కుమారుడు నిరంజన్, కుమార్తె ప్రసన్న, రోహిత్, కుమార్, మనవళ్ళు, యశ్విన్, నేహాన్స్, తెలియజేశారు.

## ఆదాని స్మార్ట్ మీటర్లు వద్దు సాధారణ మీటర్లు ముద్దు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 09:**

శ్రీకాళహస్తి పట్టణం నందుగల ఎలక్ట్రికల్ ఏడి ఆఫీసు నందు ఎలక్ట్రికల్ ఏ డి సుబ్రహ్మణ్యం ఆదాని స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీల పేరిట సామాన్య పేద ప్రజల పై ఆర్థిక భారాన్ని మోపడంపై కాంగ్రెస్ పార్టీ తరపున తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ విద్యుత్ శాఖ స్మార్ట్ మీటర్ల పేరుతో కొన్ని కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా సామాన్య పేద ప్రజల పై ఆర్థిక భారం మోపి వారి యొక్క ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేసే విధంగా తీసుకున్నటువంటి ఈ నిర్ణయాన్ని వెనువెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున ఈ స్మార్ట్ మీటర్ల పై తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడుతామని తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల పేరిట విద్యుత్ బిల్లులపై బారానిమోపి పేద ప్రజల నిత్యవసరం అయినటువంటి విద్యుత్తును మరింత ఖరీదు చేస్తున్న విద్యుత్ సంస్థలు ట్రూ అప్ చార్జీలను పూర్తిగా రద్దుచేసి పేద ప్రజలకు మేలు చేకూరేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు అంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండలం యువజన అధ్యక్షులు ఆసిఫ్, రేణిగుంట మండలం ఓబిసి అధ్యక్షులు నగేష్, నాగరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు : మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**పెద్దపల్లి :** సీఎం రేవంత్ రెడ్డికి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు. ఆయనతోపాటు మొత్తం మంత్రివర్గాన్ని రీ కాల్ చేయా అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన ఎంత ఎత్తు ఉన్నడో అంతే మెదడు ఉందని సీఎంను ఘాటుగా విమర్శించారు. మీ ఎత్తుకన్న తక్కువ మెదడు ఉన్నట్టు మాట్లాడుతున్నావని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి పిచ్చిపట్టినట్టు మాట్లాడితే ఊరుకోమన్నారు. రేవంత్ రెడ్డిని ఎర్రగడ్డ హాస్పిటల్‌కు తరలించాలని రాష్ట్రపతిని కోరుతున్నామన్నారు. హైట్‌కి తగ్గట్టు మెదడు పెంచుకోవాలని రేవంత్‌కు సూచించారు. నీకు తెలివి లేదు, నీ పక్కన ఉన్న మంత్రులకు తెలివి లేదన్నారు. ఎల్లంపల్లి ప్రారంభించింది 2004లో.. పూర్తయింది 2016లో అలాంటప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను శ్రీపాద ఎలా కట్టాడు? శ్రీపాద రావు చనిపోయింది 1999లో అని గుర్తు చేశారు. పొడుగున్నోనికి తెలివిలేదంటూ హరీశ్ రావును అవహేళన చేసేలా మాట్లాడావు. పొట్టిగున్న నీకేముంది? కాళేశ్వరం కూలిపోలేదు, నీ ముఖం కూలిపోయిందన్నారు. కాంగ్రెస్ మంత్రి వర్గం తెల్లకల్లు తాగిన కోతిలాగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలివిగా వ్యవహరించండి. అన్నారం, సుందిల్ల బ్యారేజీలను వాడండి. లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా సముద్రం పాలవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## మానసిక రుగ్మతలతోనే ఆత్మహత్యలు పెరుగుతున్నాయా !

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కన్న ఎక్కువగా, అనగా దాదాపు 12 శాతం ప్రజలు మానసిక ఆరోగ్య (మెంటల్ హెల్త్ డిసార్డర్స్) రుగ్మతలతో సతమతం అవుతున్నారని , దీని వల్ల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతూ, పేదరికం పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ, డబ్ల్యూహెచ్ఓ తాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. "ప్రపంచ ప్రస్తుత మానసిక ఆరోగ్యం (వరల్డ్ మెంటల్ హెల్త్ టుడే)" అనే నివేదికతో పాటు "మానసిక ఆరోగ్య అట్లాస్ 2024(మెంటల్ హెల్త్ అట్లాస్ 2024)" అనే పేరుతో తాజాగా విడుదలైన నివేదికల రూపంలో పలు గంభీరమైన మానసిక ప్రజారోగ్య అంశాలు బయట పడ్డాయి. మానసిక అనారోగ్యాలకు ప్రధాన కారణాలుగా ఆందోళన (ఆంగ్జైటీ), నిరాశ (డిప్రెషన్) విష వలయంలో చిక్కిన అభాగ్యులు, ముఖ్యంగా యువత, మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని నివేదిక బహిర్గతం చేయడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే ఆందోళనల నడుమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడాని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 10 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. నేడు అనేక ప్రపంచ దేశాలు మానసిక అనారోగ్యాలకు సరైన సమాధానంగా పలు పథకాలు, పాలసీలు, నిధుల కేటాయింపు చేయడం కొనసాగుతున్నాయి. అన్ని వయస్సుల ప్రజలు, ఆదాయ వర్గాలు, అన్ని దేశాలు, స్త్రీ పురుషులు కూడా మానసిక ఆరోగ్య రుగ్మతల వలలో చిక్కడం గమనించారు. రెండవ అతి పెద్ద దీర్ఘకాలిక ప్రజారోగ్య సమస్యగా మానసిక అనారోగ్య రుగ్మతలు అవతరించడం వల్ల మానవాళి శ్రేయస్సుకు భంగం కలగడం గమనించారు. నేటి డిజిటల్ యుగపు జనాభాకు మానసిక ఆరోగ్య సవాళ్లు రోజు రోజుకు పెరగడంతో సత్వరమే ప్రజారోగ్య పరిరక్షణకు పెట్టుబడులు పెంచడం వల్ల కుటుంబ పౌర సమాజ ఆరోగ్యం కుదుట పడుతుందని నివేదిక అంచనా వేస్తున్నది. మానసిక ఆరోగ్యంపై పెట్టుబడి అంటే ప్రజారోగ్యంపై పెట్టుబడి అని భావించాలని ఐరాస నివేదిక సారాంశంగా తెలుపుతున్నది. మానసిక ఆరోగ్యం ప్రతి ఒక్కరి కనీస మౌళిక హక్కు అని తెలుసుకోవాలి. మానసిక రుగ్మతలకు చికిత్స అందించని యెడల అవి ముదిరిపోయి చివరకు ఆత్మహత్యలు కూడా పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. 2021లో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో 7.27 లక్షలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ సమస్య యువతలో మరింత అధికంగా ఉన్నట్లు గమనించారు. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 అంచనాల ప్రకారం 2030 నాటికి కనీసం 33 శాతం వరకు ఆత్మహత్యలు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ప్రస్తుతం పరిణామాల అధ్యయనం ప్రకారం 12 శాతం వరకు మాత్రమే కట్టడి చేయగలిగే స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొనడం అన్ని దేశాలకు ఒక తీవ్రమైన హెచ్చరికను చేసినట్లు అవుతున్నది. మానసిక రుగ్మతల్లో ఆందోళన, నిరాశ లాంటివని ప్రధానంగా మానవాళినా పట్టి పీడిస్తున్నాయని గమనించారు. మానసిక అనారోగ్యాల వల్ల పరోక్షంగా కుటుంబాలపై ఆర్థిక భారం పడడం, ఆ వ్యక్తులు తమ వృత్తిపరమైన పనులను చేసుకోకపోవడంతో ఆయా కుటుంబాల్లో పేదరికం పెరగడం జరుగుతోంది. మానసిక రుగ్మతల చికిత్స, నివారణలకు సత్వరమే సుస్థిర పెట్టుబడులు పెట్టడం, అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం, అనేక సంస్థలు కలిసి సమన్వయంతో పని చేయడం, మానసిక రుగ్మతల పట్ల అపోహలు తొలగించడం, వీటికి కారణమైన మూలాలను వెతికి పట్టుకోవడం నిరంతరం జరగాలని నివేదిక సూచిస్తున్నది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వాలు కేటాయిస్తున్న మొత్తం ప్రజారోగ్య నిధుల్లో కేవలం 2 శాతం మాత్రమే మానసిక రుగ్మతల కట్టడికి వినియోగిస్తున్నట్లు గమనించారు. అమెరికా ఒక్కొక్కరిపై 65 డాలర్లు మానసిక రుగ్మతల కట్టడికి కేటాయిస్తే, అత్యల్ప ఆదాయ దేశాలు కేవలం సగటుల తలసరి 0.04 డాలర్లు మాత్రమే కేటాయించడం సమస్య గంభీరతను స్పష్టం చేస్తున్నది. మానసిక వైద్యులను సంప్రదించడానికి మఆనసిక రోగులు ముందుకు రాకపోవడం పెద్ద సమస్యగా కనిపిస్తున్నది. అల్పాదాయ దేశాల్లో కేవలం 10 శాతం మానసిక రోగులు చికిత్సలు పొందగలుగుతున్నారని, అభివృద్ధి చెందిన దేశాల్లో 50 శాతం మానసిక రోగులు చికిత్సలకు చొరవ చూపుతున్నట్లు గమనించారు. మానసిక ఆరోగ్య పరిరక్షణకు చిన్న పిల్లలు, పాఠశాలలు, కళాశాలల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పవలసిన అవసరాన్ని గుర్తించాలని నివేదిక వివరిస్తున్నది. కొన్ని దేశాల్లో 2020లో 39 శాతం మాత్రమే మానసిక ఆరోగ్య కేంద్రాలు పని చేయగా, నేడు అవి 80 శాతం వరకు పెరగడం కొంత ఊరటను కలిగిస్తున్నది. నేటి డిజిటల్ స్మార్ట్ సమాజంలో మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వాలు పెట్టుబడులను భారీగా పెంచడం, అన్ని స్థాయిల్లో మానసిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పడం, చట్టబద్ధంగా మానసిక రోగులకు కనీస హక్కులు కల్పించడం, సుస్థిర నిధుల కేటాయింపు, పౌర సమాజ–ఆధార మానసిక ఆరోగ్య కేంద్రాల విస్తరణ, వ్యక్తి–ఆధార మానసిక ఆరోగ్య భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తున్నది. ఈ హెచ్చరికలను పెడచెవిన పెడితే మానసిక ఆరోగ్య రుగ్మతలు విపత్తు వలె మారి పౌర సమాజం, కుటుంబాలు అనారోగ్య అయోమయంలో మునిగి జీవితాలు ఆత్మహత్యల వరకు చేరవచ్చని తెలుసుకుందాం. ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143